
కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం వద్ద నివాళులు అర్పిస్తున్న అదనపు కలెక్టర్ చందర్ నాయక్,


జిల్లా పోలీసు కార్యాలయంలో..


మద్నూర్‌లో.. నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు


జిల్లా గ్రంథాలయ సంస్థలో.. చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి

ఘనంగా అంబేడ్కర్ జయంతి

సాక్షి, నెట్‌వర్క్ : జిల్లా వ్యాప్తంగా సోమవారం బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులతో పాటు బీజేపీ, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలతో పాటు, ఉపాధ్యాయ, విద్యార్థి, కుల సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం వద్ద స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్ నాయక్ మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్‌లు బాన్సువాడలో, మద్నూర్ లోని శక్కర్గా చౌరస్తా వద్ద అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు పూలమాలలువేసి నివాళులు అర్పించారు. కామారెడ్డి మండలం శాబ్దిపూర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని కామారెడ్డి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నిమ్మ మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. నాగిరెడ్డిపేట మండలం మేజర్‌వాడీలో అంబేడ్కర్ నూతన విగ్రహాన్ని గోపాల్‌పేటకు చెందిన దాత జితేందర్ ఆవిష్కరించారు.


సదాశివనగర్‌లో ..


దోమకొండలో ..


రామారెడ్డిలో ...


పిట్లంలో ..


లింగంపేటలో..


బాన్సువాడలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి


పెద్దకొడప్‌గల్‌లో...


నస్రుల్లాబాద్‌లో..


బిచ్కుంద జీపీలో ..


ఎల్లారెడ్డిలో.. ఏఎంసీ చైర్‌పర్సన్ రజిత


గాంధారి జీపీ కార్యాలయంలో ..


ఎల్లారెడ్డిలో .. బీజేపీ జిల్లా అధ్యక్షుడు చిన్న రాజులు


జిల్లా కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో...


తాడ్వాయిలో ..


బీబీపేటలో..


రాజంపేట మండల కేంద్రంలో ..


భిక్కనూరు మండలం లక్ష్మీదేవునిపల్లిలో...


దేశాయిపేట్ గ్రామంలో ....


జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..


జిల్లా కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ..


పాల్వంచలో..


కామారెడ్డి రూరల్ : శాబ్దిపూర్ గ్రామంలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు


నాగిరెడ్డిపేట : మేజర్‌వాడీలో ...

క్లుప్తంగా

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సురేందర్

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): వరంగల్‌లో ఈ నెల 27న తలపెట్టిన బీఆర్‌ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్ సూచించారు. రజతోత్సవ సభకు సంబంధించి మండలకేంద్రంలో సోమవారం బీఆర్‌ఎస్ కార్యకర్తలతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. రజతోత్సవ సభకు ఎల్లారెడ్డి నియోజకవర్గం నుంచి సుమారు 3,500మందిని తరలించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు.సమావేశంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు సిద్దయ్య, ఎల్లారెడ్డి ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, మాజీజెడ్పీటీసీ మనోహర్‌రెడ్డి, పలుగ్రామాల నాయకులు పాల్గొన్నారు.

27న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

బాన్సువాడ రూరల్: తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఆరో తరగతిలో పూర్తి స్థాయి సీట్లతో పాటు 7 నుంచి పదో తరగతి వరకు గల బ్యాక్ లాగ్ సీట్ల భర్తీకి ఈనెల 27న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు కొత్తాబాది మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కమల్‌కిషోర్ తెలిపారు. ఈనెల 21 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

ఎల్లారెడ్డి పద్మశాలి సంఘం మహిళా కార్యవర్గం ఎన్నిక


ఎల్లారెడ్డి పట్టణ పద్మశాలి సంఘం మహిళా కార్యవర్గ సభ్యులు

ఎల్లారెడ్డిరూరల్ : ఎల్లారెడ్డి పట్టణ పద్మశాలి సంఘం మహిళా అధ్యక్షురాలిగా నామ విజయలక్ష్మిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రవికుమార్ తెలిపారు. సోమవారం పద్మశాలి సంఘం భవనంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పట్టణ మహిళా సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షురాలిగా మ్యాతరి సుజాత, శేర్ల రూప, ప్రధాన కార్యదర్శిగా తమ్మల లాస్య, కోశాధికారిగా గూడ మానస, కార్యదర్శులుగా తమ్మల గాయత్రి, మాలతి, లలిత, మమత, సహాయ కార్యదర్శులుగా రజిత, కృష్ణవేణి, పద్మావతి, వనజలను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గానికి సంఘ సభ్యులు అభినందనలు తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ


బాన్సువాడలో చెక్కులు పంపిణీ చేస్తున్న పోచారం, కాసుల బాల్‌రాజ్

బాన్సువాడ : బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంగళవారం వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్‌లు పంపిణీ చేశారు. 75 మందికి రూ.20.38 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు. బాన్సువాడ బీడి వర్కర్స్ కాలనీ డబుల్ బెడ్ రూం లబ్ధిదారులకు రూ.26.13 లక్షలు, బోర్లం క్యాంపు గ్రామాలకు చెందిన డబుల్ బెడ్ రూం లబ్ధిదారులకు రూ. 47.20 లక్షల బిల్లులను అందజేశారు. గతంలో డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లులు వచ్చాయని, ఇంకా రావాల్సిన బిల్లులు త్వరలో వస్తాయని పోచారం అన్నారు.

ఆకట్టుకున్న మల్లయోధుల పోరు


మల్లయోధుడికి వెండికడియాన్ని బహూకరిస్తున్న నిర్వాహకులు

నిజాంసాగర్(జుక్కల్): మత్తడి పోచమ్మ ఉత్సవాల్లో భాగంగా సోమవారం మహమ్మద్ నగర్ మండలం బూర్గుల్, నిజాంసాగర్ మండలం మల్లూర్ గ్రామాల్లో సోమవారం మల్లయోధుల కుస్తీ పోటీలు హోరాహోరీగా సాగాయి. చుట్టు పక్క మండలాలతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి మల్లయోధులు కుస్తీ పోటీల్లో తలపడ్డారు. కుస్తీ పోటీల్లో గెలుపొందిన మల్లయోధులకు నిర్వాహకులు నగదును బహుమానంగా అందజేశారు.

అమరవీరులకు నివాళులు

ఎల్లారెడ్డి: అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా అగ్ని ప్రమాదాలలో మృతి చెందిన అమర వీరులకు అగ్ని మాపక సిబ్బంది సోమవారం నివాళులు అర్పించారు. వారి ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈసందర్భంగా ఫైర్ ఆఫీసర్ వినోద్ మాట్లాడుతు అగ్ని మాపక వారోత్సవాలు 14నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తామన్నారు. మొదటి రోజులో భాగంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం, అమర వీరులకు నివాళి అర్పించమన్నారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులున్నారు.

మద్నూర్‌లో..

మద్నూర్(జుక్కల్): మండలకేంద్రంలోని ఫైర్ స్టేషన్‌లో ఇన్‌చార్జి ఫైర్ అధికారి మదన్ సోమవారం అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించారు. ఈసందర్భంగా పనిముట్లకు అధికారులు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.


అగ్నిప్రమాదాలలో మృతి చెందిన అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

'మధ్యాహ్న' కార్మికులకు రూ.10 వేల వేతనం చెల్లించాలి



మహాసభలో మాట్లాడుతున్న ఓమయ్య

బాన్సువాడ : మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.10 వేల వేతనం చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఓమయ్య డిమాండ్ చేశారు. సోమవారం బాన్సువాడలో మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా రెండో మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు.బిల్లులు మాత్రం నెల నెల చెల్లించడం లేదని, కార్మికులకు వేతనాలు రావడంలేదన్నారు.

కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్రపాణి, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సోఫియా, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్‌రాములు, జిల్లా కార్యదర్శి బాల్‌రాజ్, దశరథ్, శంకర్, వెంకట్, సురేష్ తదితరులున్నారు.

రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత పౌరులది



బిచ్కుందలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

దోమకొండ గ్రామంలో ర్యాలీ తీస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

బిచ్కుంద/దోమకొండ : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నాయకులు రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. బిచ్కుంద, దోమకొండ మండలకేంద్రాల్లో కాంగ్రెస్ నాయకులు జైబాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టారు. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత పౌరులందరిపై ఉందన్నారు. బీజేపీతో రాజ్యాంగానికి ముప్పు ఏర్పడిందని విమర్శించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మల్లికార్జునప్ప షెట్కార్, పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, మాజీ జెడ్పీటీసీ తిరుమల గౌడ్ సింగిల్‌విండో చైర్మన్ పన్యాల నాగరాజ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నల్లపు అంజలి,పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పార్వతి పరమేశ్వరుల కల్యాణం


కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

నిజాంసాగర్(జుక్కల్): మండల కేంద్రంలోని చంద్రమౌళీశ్వర ఆలయం వార్షికోత్సవాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం పార్వతి, పరమేశ్వరుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. దేవతా మూర్తుల ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. రెడ్డిశెట్టి లక్ష్మి, భాస్కర్ దంపతులు కల్యాణం జరిపించారు.

తిప్పాపూర్‌లో వేంకటేశ్వర స్వామి..


వేంకటేశ్వర స్వామి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

భిక్కనూరు: మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో అతి పురాతనమైన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వార్షికోత్సవ ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి వారికి లక్ష్మీదేవి (శ్రీదేవి), భూదేవి అమ్మవార్ల విగ్రహాలకు పంచామృతాభిషేకాలు జరిపించారు. పురోహితులు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో స్వామివారికి అమ్మవార్లకు కల్యాణం శాస్త్రోక్తంగా జరిపించారు. రాత్రి పల్లకీ సేవను గ్రామంలో ఊరేగించారు.

ఆధ్యాత్మికం

నీలకంఠేశ్వరాలయంలో అన్నపూజ



ఎల్లారెడ్డిరూరల్: పట్టణంలోని నీలకంఠేశ్వరాలయంలో చైత్రమాసంలోని సోమవారం సందర్భంగా శివుడికి ప్రత్యేకంగా అభిషేకాలు, అన్నపూజ కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ పూజారి సంగమేశ్వరప్ప తెలిపారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

శివాలయంలో అభిషేక పూజలు

నస్రుల్లాబాద్(బాన్సువాడ):మండలంలోని నెమ్లి గ్రామంలో గల పంచముఖ శివాలయంలో సోమవారం శివలింగానికి అభిషేకాలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఉదయం రుద్రాభిషేకం, పంచామృత అభిషేకాలు చేశారు.

రాంమందిరం నిర్మాణం కోసం విరాళాల సేకరణ

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలో రాం మందిరం నిర్మాణం కోసం విరాళాలు సేకరిస్తున్నారు. మండల కేంద్రంలోని పాతరి హనుమాన్ మందిరం వద్ద రాంమందిరం చేపట్టేందుకు ఇది వరకే భూమి పూజ చేశారు. భక్తులు చందాలు ఇచ్చి ఆలయ నిర్మాణం కోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో రామందిరం నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీ సీతారామచంద్ర స్వామికి నాగవల్లి


నాగవల్లి చేస్తున్న అర్చకులు

రామారెడ్డి: ప్రముఖ పురాతన పుణ్యక్షేత్రం శ్రీ సీతారామచంద్రస్వామి శ్రీ రాజరాజేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం స్వామివారికి నాగవల్లి, ఏకాంత సేవ కార్యక్రమాలను నిర్వహించారు.మంగళవారం అలంకరణ పూజ నైవేద్యంతో బ్రహ్మోత్సవాలు ముగియను ఉన్నాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రంగు రవీందర్ గౌడ్,ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గాండ్ల సాయిలు, ఉపాధ్యక్షుడు శంకర్ గౌడ్, అంబానీ ప్రసాద్ వేద పండితులు తదితరులు పాల్గొన్నారు

చుక్కాపూర్‌లో సుదర్శన నారసింహ హోమం


హోమం నిర్వహిస్తున్న అర్చకులు

మాచారెడ్డి: చుక్కాపూర్‌లోని శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో సోమవారం సుదర్శన నారసింహ హోమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు హోమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కమలాకర్‌రెడ్డి, ఈవో శ్రీధర్రావు, డైరెక్టర్ లక్ష్మీరాజం, అర్చకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అయ్యప్ప జన్మదినం సందర్భంగా అన్నదానం

మద్నూర్(జుక్కల్): మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద గల హనుమాన్ ఆలయంలో సోమవారం శ్రీ శబరిమల అయ్యప్ప స్వామి జన్మదినోత్సవ కార్యక్రమాన్ని భక్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా నరేష్‌గౌడ్ స్వామి భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

సెలవుల్లోనూ.. దరఖాస్తుల స్వీకరణ


దరఖాస్తులు స్వీకరిస్తున్న ఇన్‌చార్జి అధికారి శ్రీకాంత్

దోమకొండ: నిరుద్యోగులకు స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం ప్రవేశపెట్టింది. ఈ నెల 14వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణకు అవకాశం కల్పించింది. ఈ నెల 12 నుంచి 14 వరకు వరుసగా సెలవులు వచ్చాయి. సెలవుల్లోనూ ఇబ్బంది లేకుండా ఎంపీడీవో కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాలు తెరిచే ఉంచి దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తుదారులు ఎలాంటి అపోహలు చెందవద్దని మంగళవారం వరకు దరఖాస్తులు తీసుకుంటామని అధికారులు తెలిపారు. దోమకొండ మండలంలో సోమవారం వరకు 910 దరఖాస్తులు వచ్చినట్లు మండల పరిషత్ ప్రజాపాలన ఇన్‌చార్జి అధికారి శ్రీకాంత్ 'సాక్షి'తో తెలిపారు.